14న మంగళూరుకు మోదీ

అదే రోజు బెంగళూరు ఉత్తరలో రోడ్‌షో... మండ్యలో ప్రచారానికి రాహుల్...

రాష్ట్రంలో హోరెత్తనున్న ప్రచారం



బెంగళూరు, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): తొలివిడత ప్రచారం మలివిడత నామినేషన్ల హోరు రాష్ట్రంలో ఎన్నికల వేడి పెంచుతోంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాష్ట్రంపై ప్రత్యేక దృష్టి సారించారు. నామినేషన్లకు ముందే ఒక విడత ప్రచారం ముగించిన ప్రధాని మరో పది రోజుల్లో రెండుసార్లు రాష్ట్ర పర్యటనకు వస్తున్నట్టు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల వేళ కన్నడిగులను ఆకట్టుకునేలా మోదీ 'ఎక్స్'లో 'నమో కన్నడ' పేరిట ప్రత్యేక ఖాతాను తెరిచారు. రాష్ట్రంలో ప్రతి ఓటరుకు ప్రధాని ప్రసంగాలు, సమాచారం చేరవేసేలా 'నమో కన్నడ' ఖాతాకు శ్రీకారం చుట్టారు. ఈనెల 14న ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాష్ట్రానికి వస్తున్నారు. సాయంత్రం మంగళూరులో రోడ్‌షోలో పాల్గొంటారు. వాస్తవానికి మంగళూరు బహిరంగసభలో ప్రధాని పాల్గొనాల్సి ఉండేది, కానీ కేవలం రోడ్‌షోకే ప్రధాని కార్యక్రమాన్ని మార్పు చేశారు. బెంగళూరు, చిక్కబళ్లాపుర నగరాలలోనూ ప్రధాని రోడ్‌షో జరగనుంది. బెంగళూరు ఉత్తర పరిధిలోని బ్యాటరాయనపుర, హెబ్బాళ శాసనసభ నియోజకవర్గాల పరిధిలో రోడ్‌షో ఉంటుంది. కాగా ప్రధాని మోదీ మూడో విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా రామనగరలో రోడ్‌షోలో పాల్గొననున్నారు. ఈనెల 19 లేదా 20 తేదీలలో రామనగరకు వచ్చి బీజేపీ అభ్యర్థి డాక్టర్ సీఎన్ మంజునాథ్ తరఫున ప్రచారం చేయనున్నారు. ఇదే సమావేశంలో జేడీఎస్ జాతీయ అధ్యక్షుడు, మాజీ ప్రధాని దేవెగౌడ పాల్గొంటారు. రామనగరలో భారీ బహిరంగసభ ఏర్పాటు చేయనున్నారు.

మండ్యలో ప్రచారానికి రాహుల్



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారానికి రానున్నారు. ఈనెల 17 లేదా 20 తేదీలలో రాహుల్‌గాంధీ, మండ్య అభ్యర్థి వెంకట రమణగౌడ అలియాస్ స్టార్ చంద్రు తరఫున ప్రచారం చేయనున్నారు. రాహుల్ పాల్గొనే బహిరంగసభకు పెద్దఎత్తున ప్రజలు పాల్గొంటారని మండ్య ఎమ్మెల్యే రవికుమార్ గణిగ తెలిపారు. రాహుల్‌గాంధీతోపాటు సీఎం సిద్దరామయ్య, డీసీఎం డీకే శివకుమార్, నటి, మాజీ ఎంపీ రమ్య కూడా పాల్గొంటారన్నారు. రాహుల్‌గాంధీ ఆ తర్వాత పలు బహిరంగసభలలో పాల్గొంటారని పార్టీ వర్గాలు తెలిపాయి.



ఫలితాలను చూసుకుంటున్న విద్యార్థినులు

మొత్తం 81.5 శాతం ఉత్తీర్ణత.. ప్రథమ స్థానంలో దక్షిణకన్నడ, ఉడుపి జిల్లాలు... చివరి స్థానంలో గదగ్

పీయూసీ ఫలితాల్లో బాలికలదే పైచేయి

బెంగళూరు, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఇటీవల నిర్వహించిన పీయూసీ పరీక్షల ఫలితాలను బోర్డు అధికారులు బుధవారం ప్రకటించారు. మరోసారి బాలికలే ఉత్తమ ఫలితాలు సాధించారు. ద్వితీయ పరీక్షల్లో 81.5శాతం ఉత్తీర్ణత సాధ్యమైంది. 6,81,079 మంది విద్యార్థుల్లో 5,52,690 మంది ఉత్తీర్ణులయ్యారు. సైన్స్ విభాగంలో 2,49,927 మంది, ఆర్ట్స్‌లో 1,28,448 మంది, కామర్స్‌లో 1,74,315 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. దక్షిణకన్నడ జిల్లా 97.37శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో నెంబరువన్‌స్థానంలో నిలిచింది. ఉడుపి జిల్లా 96.80శాతంతో ద్వితీయస్థానంలోనూ, విజయపుర జిల్లా 94.89శాతంతో తృతీయ స్థానంలో నిలిచింది. గదగ్ జిల్లా చివరిస్థానంలో నిలిచింది.

రాష్ట్రవ్యాప్తంగా ద్వితీయ పీయూ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన వారి వివరాలిలా ఉన్నాయి.

ఆర్ట్స్ విభాగంలో టాపర్లు

మేధ	596/600	ఎస్ఎంకెఆర్‌వి, బెంగళూరు
వేదాంత్ జ్ఞానుభా	596	ఎస్ఎస్ కళాశాల, విజయపుర
కవితా బివి	596	ఐఎన్‌డీప, కొట్టూరు
రవీనా సోమప్పలమాని	595	కేఈబీ క్యాంప్, ధారవాడ
పురోహిత్ కుషిబెన్	594	వివేకానంద, పుత్తూరు
అనుశ్రీ బసవరాజ్	594	ఎస్ఎంఎం పాటిల్, హూవిన హడగలి
శశిధర్ డి	594	ఐఎన్‌డీపీ, కొట్టూరు
చుక్కి కేశి	594	డీవీఎస్ ఐఎన్‌డీపీ శివమొగ్గ
సౌందర్య	593	శరణబసవేశ్వర, సింధగి
ఎంపి బీరేశ్	593	ఇందు ఇన్నోవేటివ్, కొట్టూరు

కామర్స్ విభాగంలో

జ్ఞానవి ఎం	597/600	విద్యానిధి ఐఎస్‌డిపి, తుమకూరు
పవన్ ఎంఎస్	596	కుమదావతి, ఎస్‌సీసీఎం, శికారిపుర
హర్షిత్ ఎస్‌హెచ్	596	పూర్ణ ప్రజ్ఞ, ఉడుపి
బి తులసి	596	కెనరా పీయూ, మంగళూరు
తేజస్విని కె కాలె	596	ఎంఈఎస్, మల్లేశ్వరం
వైష్ణవి పిఎం	595	ఎస్‌బి మహవీర్‌జైన్, వీవీపురం బెంగళూరు
పూర్వి సదానంద	595	న్యూ హారిజాన్ కస్తూరినగర్, బెంగళూరు
బి అశ్రిత	595	ఎస్‌బిజిఎన్ఎస్, ఆగలగుర్కి
అనుపమ	595	విద్యామందిర, మల్లేశ్వరం
ధీరజ్ ఎస్	595	పీఈఎస్, బెంగళూరు

సైన్స్ విభాగంలో...

పేరు	మార్కులు	విద్యాసంస్థ
విద్యాలక్ష్మి	598/600	విద్యానికేతన్, హుబ్బళ్ళి
ఊర్విశ్ ప్రశాంత్	597	ఆదిచుంచనగిరి, మైసూరు
వైభవి ఆచార్య	597	విద్యోదయ కళాశాల, ఉడుపి
జాన్వి తుమకూరు	597	ఆర్‌వీపీబీ, మైసూరు.
గుణసాగర్	597	ఎక్సలెంట్ పీయూ, మూడబిదరె.
ఫాతిమా ఇమ్రాన్	596	ఆర్‌వి కళాశాల, జయనగర్.
శ్రీమన్ నారాయణ్	596	ఎంఈఎస్, మల్లేశ్వరం.
గౌరి సంజీవ్	596	బనజవాడ, ఆర్‌ఈఎస్, అథణి
అబిజయ్	596	ఆర్‌వి కళాశాల, జయనగర్
హరిప్రియ	596	ఎస్‌బీజీఎన్ఎస్, ఆగలగుర్కి, చిక్కబళ్ళాపుర
అపూర్వ	595	పీఈఎస్ కళాశాల, బెంగళూరు



29 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు

బెంగళూరు, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ద్వితీయ పీయూసీ ఫలితాలు ప్రకటించిన రోజు నుంచే సప్లిమెంటరీ రాయదలచిన అభ్యర్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ద్వితీయ పీయూసీ సప్లిమెంటరీ పరీక్షలు ఏప్రిల్ 29 నుంచి మే 16వరకూ సాగుతాయని పీయూసీ బోర్డు డైరెక్టర్ మంజుశ్రీ ప్రకటించారు. బుధవారం ద్వితీయ పీయూసీ పరీక్షల ఫలితాలను ప్రకటించారు. ఫెయిలయినవారితో పాటు మార్కులు పెంచుకునేందుకు రాయదలచిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. బుధవారం నుంచి ప్రారంభమయ్యే ప్రక్రియ ఈనెల 16వరకూ సాగుతుందన్నారు. సాధారణ రుసుంతో 18వ తేదీ వరకూ గడువు ఉంటుందని, జరిమానాతో పాటు ఫీజు చెల్లించేందుకు 24వ తేదీ దాకా అవకాశం ఉంటుందని నేరుగా కళాశాలల ప్రిన్సిపాళ్లకు లేదా ఆన్‌లైన్‌లోనూ దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. ఒక సబ్జెక్ట్‌కు రూ.140 కాగా రెండు సబ్జెక్టులకు రూ.270, మూడు లేదా అంతకంటే ఎక్కువ సబ్జెక్టులకు రూ.400గా ఫీజు ఉంటుందన్నారు. తొలిసారి మార్కుల పరిశీలనలకు ఒక సబ్జెక్టుకు రూ.175గా ఉంటుందన్నారు.

'కుమార' విందుకు

ఎన్నికల అధికారుల చెక్

తోటలో ఏర్పాటు చేసిన కుర్చీలు, షామియానాల తొలగింపు

పండుగ చేసుకోవడమూ నేరమేనా..? : కుమారస్వామి



ఫాం హౌస్‌లో ఎన్నికల అధికారుల బృందం

బెంగళూరు, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) జేడీఎస్ నేత, మండ్య లోక్‌సభ అభ్యర్థి హెచ్‌డీ కుమారస్వామికి చెందిన బిడది తాలూకా కేతగానహళ్లి తోటలో ఉగాది పండుగ తర్వాత ఏర్పాటు చేసిన మాంసాహార విందుకు ఎన్నికల అధికారులు చెక్ పెట్టారు. మండ్య ప్రాంతానికి చెందిన ముఖ్య నాయకులను విందుకు ఆహ్వానించారు. మధ్యాహ్నం విందు ఉంటుందనే సమాచారం తెలిసిన మేరకు కాంగ్రెస్ నాయకులు ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అధికారులు తోటను సందర్శించారు. విందుకు ఏర్పాటు చేసుకున్న కుర్చీలను, షామియానాలను తొలగించారు. ఇదే విషయమై కుమారస్వామి మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ చేసే విందులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని, తాము నలుగురు కలిస్తే నేరమవుతోందని మండిపడ్డారు. బిడది తోటలో విందు ఏర్పాటు చేయలేదని, తమకు ఎన్నికలకు అదే కార్యాలయమన్నారు. ఎవరు తహసీల్దారుపై ఒత్తిడి తెచ్చారో తనకు తెలుసు అన్నారు. కాంగ్రెస్ పార్టీకి మా సంప్రదాయాలు, సంస్కృతి అంటే గిట్టదన్నారు. హిందువుల పండుగలంటే వారికి పచ్చకామెర్లు అని ఆరోపించారు. ఇదే విషయమై జేడీఎస్ పార్టీ 'ఎక్స్' ద్వారా ఓ పోస్ట్ చేసింది. ప్రతి హిందువు ఇంట్లోనూ ఉగాది తర్వాత మాంసాహార విందు జరుగుతుందని, అదే తరహాలోనే కుమారస్వామి తోటలోనూ రాజకీయ మిత్రులు, బంధువులను విందుకు పిలిచారన్నారు. పాడ్యమి అంటే మాంసాహార విందు అన్నారు. అక్కడ నగదు, మద్యం, చీరలు, కుక్కర్లు, ఫ్రిజ్‌లు, కూపన్‌లు పంచే విధానం ఉండదని పరోక్షంగా డీకే శివకుమార్, డీకే సురేశ్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.



కనిపించిన నెలవంక నేడు ఈద్ ఉల్ ఫితర్

బెంగళూరు, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): నెలరోజులపాటు ఉపవాసదీక్షలు చేసిన ముస్లిలు నెలవంక దర్శనమివ్వడంతో ఈద్ ఉల్ ఫితర్ వేడుకలకు సిద్ధమయ్యారు. రాష్ట్రమంతటా గురువారం రంజాన్ పండుగ ఆచరించనున్నారు. బెంగళూరు తోపాటు అన్ని ప్రాంతాల్లోనూ ఈద్గా మైదానాల్లో ప్రార్థనలు జరుపుకొనేందుకు తగిన ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఉదయం నుంచే సామూహిక ప్రార్థనలు చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకోనున్నారు. కాగా కేరళలో చంద్రుడి దర్శనమయిందని దక్షిణకన్నడ, ఉడుపి జిల్లాల్లో బుధవారం రంజాన్ నిర్వహించారు. దక్షిణకన్నడ జిల్లా ఖాజి త్వాకా అహ్మద్ ముస్లియార్ పిలుపు మేరకు అక్కడ పండుగ చేసుకున్నారు.



బీజేపీ ఎమ్మెల్యేలు... కాంగ్రెస్‌కు ప్రచారం..!



బెంగళూరు, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): వారిద్దరూ బీజేపీ ఎమ్మెల్యేలు... గత ప్రభుత్వంలో మంత్రులుగానూ వ్యవహరించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరఫున బహిరంగంగానే ప్రచారం చేస్తున్నారు. బెంగళూరు యశ్వంతపుర బీజేపీ ఎమ్మెల్యే ఎస్‌టీ సోమశేఖర్, ఉత్తర కన్నడ జిల్లా యల్లాపుర ఎమ్మెల్యే శివరాం హెబ్బార్ తీరు సర్వత్రా విమర్శలకు దారి తీస్తోంది. వీరిద్దరూ ఇటీవల కొన్ని నెలలుగా సొంత పార్టీ బీజేపీతో పాటు నాయకులకు, కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. బెంగళూరు ఉత్తర కాంగ్రెస్ అభ్యర్థి రాజీవ్ గౌడ తరఫున ఎస్‌టీ సోమశేఖర్ నిరంతరంగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. అభ్యర్థితో కలసి బహిరంగసభల్లోనూ పాల్గొంటున్నారు. ఇదే తరహాలోనే ఉత్తర కన్నడ కాంగ్రెస్ అభ్యర్థి అంజలి నింబాల్కర్ తరఫున శివరాం హెబ్బార్ ప్రచారంలో పాల్గొంటున్నారు. ఉత్తరకన్నడ బీజేపీ అభ్యర్థి విశ్వేశ్వర హెగ్డే కాగేరి పార్టీ రాష్ట్ర నాయకులకు పరిస్థితిని వివరించారు. శివరాం హెబ్బార్ వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. వీరిద్దరూ బీజేపీని వీడి కాంగ్రెస్‌లో వెళ్లేందుకు సిద్ధమయ్యారు. కొన్ని కారణాలతో వాయిదాలు పడుతూ వస్తోంది.

14న ఉగాది విశిష్ట సాహితీ పురస్కారాల ప్రదానం

బెంగళూరు, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): నగరంలోని తెలుగు విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన 71వ ఉగాది విశిష్ట, సాహితీ పురస్కారాల ప్రదానం జరగనుంది. వయ్యాలికావల్‌లోని శ్రీకృష్ణదేవరాయ కళామందిరంలో కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు తెలుగు విజ్ఞాన సమితి అధ్యక్షుడు రాధాకృష్ణరాజు వెల్లడించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రముఖ కన్నడ రచయిత్రి, నాడోజ కమలా హంపనకు ఉగాది సాహితీ పురస్కారాన్ని, ప్రముఖ నటుడు చరణ్‌రాజ్‌కు ఉగాది విశిష్ట పురస్కారాన్ని, తెలుగు రచయిత్రి, కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు విభాగం సంచాలకులు డాక్టర్ సి.మృణాళినికి ఉగాది సాహితీ పురస్కారాన్ని ప్రదానం చేస్తామన్నారు. ముఖ్యఅతిథులుగా జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, పద్మభూషణ్ డాక్టర్ చంద్రశేఖర్ కంబార, కన్నడ సాహిత్య పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు నాడోజ మహేశ్‌జోషి పాల్గొంటారని పేర్కొన్నారు. తెలుగు విజ్ఞాన సమితి విద్యాసంస్థల అధ్యక్షుడు శ్యామరాజు, ప్రధాన కార్యదర్శి ఇడమకంటి లక్ష్మిరెడ్డి సారథ్యంలో కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఖరగ్‌పూర్ వికాసనాట్య మండలిచే సాంస్కృతిక కార్యక్రమాలు, రంగస్థల నటుడు డాక్టర్ పీవీఎన్ కృష్ణచే మయసభ ఏకపాత్రాభినయం, రోహిత్‌సిద్ధచే వేణుగానం ఉంటుందన్నారు. సాయంత్రం 4 గంటలకు కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు.

పీయూసీ ఫలితాల్లో పీఈఎస్ విజయకేతనం



అపూర్వ



కుశాల్



భవన్



మణికంఠ



ధీరజ్. ఎస్



పవిత్ర




లావణ్య



సంజయ్ ప్రసన్న సింహ

బెంగళూరు, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) ద్వితీయ పీయూసీ ఫలితాల్లో పీఈఎస్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. కామర్స్‌లో ధీరజ్ 595/600 మార్కులతో 99.2శాతం సాధించారు. కామర్స్ విభాగంలో 243 మందికిగాను 241 మంది ఉత్తీర్ణులయ్యారు. స్టాటిస్టిక్స్‌లో 9మంది, బేసిక్ మ్యాథ్స్‌లో ఐదుగురు, అకౌంట్స్‌లో ముగ్గురు, సంస్కృతంలో ఏడుగురు వందకు వందమార్కులు సాధించారు. పవిత్ర 592 (98.7శాతం), లావణ్య. బి 588 (98శాతం), సంజయ్ ప్రసన్న సింహ 587 (97.8శాతం), సుకృతి ఆర్ భట్ 586 మార్కులతో 97.7శాతం, స్కంద ప్రణవ్ 584 మార్కులతో 97.3 శాతం, అపూర్వ 583 మార్కులతో 97.2 శాతం ఉత్తీర్ణత సాధించారు. సైన్స్ విభాగంలో 392 మందిలో 386 మంది ఉత్తీర్ణులయ్యారు. కన్నడలో ఒకరు, కెమిస్ట్రీలో ఒకరు, మ్యాథమ్యాటిక్స్‌లో తొమ్మిది మంది, బయోలజీలో ఇద్దరు, సంస్కృతంలో ఏడుగురు వంద శాతం సాధించారు. అపూర్వ 595/600 (99.2శాతం), కుశాల్ ఎం 588 మార్కులతో 98 శాతం, భవన్ 586 మార్కులతో 97.7శాతం, మణికాంత్ ఎం. గౌడ 583 మార్కులతో 97.2శాతం, మానస 582 మార్కులతో 97శాతం సాధించారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను పీఈఎస్ యూనివర్సిటీ చాన్స్‌లర్ ప్రొఫెసర్ దొరస్వామి ప్రత్యేకంగా అభినందించారు.



తుంగభద్ర నీటి మట్టం : 1633 అడుగులు

	ప్రస్తుతం	గత ఏడాది
నీటి మట్టం (అడుగులు)	1,579.12	1,578.05
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	000	000
ఔట్ ఫ్లో (క్యూసెక్కులు)	232	3,252
సామర్థ్యం (టీఎంసీలు)	4.06	3.59

గురుప్రసాద్ పంచాంగం విడుదల



పంచాంగాన్ని విడుదల చేస్తున్న శరణమ్మ

బళ్లారి సిటీ, ఏప్రిల్ 10: నగరంలోని దుర్గమ్మ ఆలయప్రాంగణంలో మంగళవారం మఠం గురుప్రసాద్ సంకలనం చేసిన పంచాంగాన్ని కొక్కరచేడికి చెందిన శరణమ్మ విడుదల చేశారు. హిందూ ధార్మిక శాఖ, బళ్లారి కల్చరల్ యాక్టివిటీస్ అసోషియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పండిట్ గురుప్రసాద్ పంచాంగ శ్రవణం చేశారు. మఠం గురుప్రసాద్ మాట్లాడుతూ.. 2024-25 సంవత్సరం మిశ్రమ ఫలితాలను ఇస్తుందని, అతివృష్టి, అనావృష్టి, భూకంపాలు, ధరలు పెరుగుతాయని, యుద్ధాలు జరుగుతాయని, అంతర్జాతీయ స్థాయిలో అశాంతి నెలకొంటుందన్నారు. కొక్కర చేడు శ్రీ శంకరానంద గిరి గురు సేవాశ్రమం మాతాజీ శరణమ్మ మాట్లాడుతూ భారతీయ సంప్రదాయంలో పంచాంగ శ్రవణం వల్ల మేలు జరుగుతుందని, ప్రతి వ్యక్తి తన రాశిని తెలుసుకుని జాగ్రత్తగా జీవనం సాగించేందుకు దోహదపడుతుందన్నారు. తదుపరి జిలాన్ బాషా, శ్రీలక్ష్మి కళాట్రస్టు విద్యార్థులు నృత్య ప్రదర్శన చేశారు. ఈసందర్భంగా కర్ణాటక హిస్టరీ అకాడమీ జిల్లా అధ్యక్షుడు టి.హెచ్.ఎం. బసవరాజ్, బసవరాజేశ్వరి ఎడ్యుకేషన్ గ్రూప్ అధ్యక్షుడు డాక్టర్ మహిపాల్, బళ్లారి కల్చరల్ యాక్టివిటీస్ అసోషియేషన్ అధ్యక్షుడు శీలబ్రహ్మయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు సిద్ధలింగప్ప, ఎంటీ, మల్లేశ్, ఏపీఎంసీ రామచంద్ర, యశ్వంత్‌రాజ్ నాగిరెడ్డి ,పూజారి గాదెప్ప, రమణప్ప భజంత్రీ తదితరులు పాల్గొన్నారు.

వరిగడ్డి వామి దగ్ధం



మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

బళ్లారి సిటీ, ఏప్రిల్ 10: కొందరు ఆగంతకుల చేతిలో లక్షలాది రూపాయల పశుగ్రాసం అగ్నికి ఆహుతైన ఘటన మంగళవారం సాయంత్రం హొసపేటలో చోటుచేసుకుంది. హొస్పేట తాలూకా కమలాపూర్ పరిధిలోని సీతారామ తండా సమీపంలోని ఎస్ఆర్ క్యాంపులో కృష్ణమూర్తికి చెందిన గడ్డివాముకు కొందరు ఆగంతకులు నిప్పంటించగా అది పూర్తిగా దగ్ధమైంది. సుమారుగా 22బండ్ల వరి గడ్డి, 12లోడ్ల మొక్కజొన్నకంకులు కాలిపోయాయి. విషయం తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న అగ్ని మాపక స్టేషన్ సిబ్బంది పెను ప్రమాదాన్ని తప్పించారు. కమలాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. రూ.2.20 లక్షల విలువైన ఎండుగడ్డి దగ్ధమైనట్లు అంచనా వేస్తున్నారు.

కళావిభాగంలో రైతుబిడ్డకు ప్రథమ స్థానం



కవిత

కంప్లి, ఏప్రిల్ 10 : విజయనగర జిల్లా కూడ్లిగి తాలుకా చౌడాపురం గ్రామానికి చెందిన కవిత ఈ సంవత్సరం జరిగిన పీయూ ఫలితాల్లో కళావిభాగంలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానాన్ని దక్కించుకుంది. ఒక రైతు కుటుంబంలో పుట్టి వ్యవసాయ పనులు చేస్తూ కళారంగంలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానం సాధించడంతో తల్లిదండ్రుల సంతోషానికి అవధిలేకుండా పోయింది. కొట్టూరులో విద్యాభ్యాసం చేస్తున్న ఆ బాలికకు రాష్ట్రంలో ప్రథమ స్థానం రావడంతో బాణసంచాలు కాల్చుతూ స్వీట్లు పంచుకున్నారు. తాను ఐపీఎస్ గానీ, ఐఏఎస్‌గానీ అవ్వాలనుకున్నట్లు కవిత తెలిపారు.

అప్పటి ఓటమితోనే నేడు సీఎం పదవి

●1991లో కొప్పళ నుంచి పోటీ ● సిద్దూతో పాత అనుభవాలను గుర్తుకు తెచ్చుకున్న స్థానికులు

బళ్లారి గాంధీనగర్, ఏప్రిల్ 10 : ఇది మాత్రం నిజమేననిపిస్తుంది... ఒకప్పుడు కొప్పళ లోక్‌సభ స్థానం నుంచి జనతా పార్టీ తరపున పోటీ చేసిన తాను ఓటమి చెందడం, ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కావడానికి ఉపయోగపడిందని సీఎం సిద్ధరామయ్య కొప్పళకు వచ్చిన ప్రతి సారి గుర్తు చేసుకుంటారు. అప్పట్లో కొప్పళ జిల్లా ప్రజలు చూపిన అభిమానాన్ని, పాతజ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉంటారని స్థానిక నాయకులు తెలుపుతున్నారు. నిజమే మరి కొంతమంది పోటీ చేయడం కారణంగా రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఆయా నియోజకవర్గాలు అందరి దృష్టిని ఆకర్షిస్తాయి.

అదే తరహాలో 1991 సంవత్సరంలో కొప్పళ లోక్‌సభ నియోజకవర్గం అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సిద్దరామయ్య లోక్‌సభ ఎన్నికల్లో అక్కడి నుంచి పోటీ చేయడమే ప్రధాన కారణం. రాజకీయంగా మైసూరులో పోటీ చేసి మంచిపేరు తెచ్చుకున్న సిద్ధరామయ్య ఆ తరువాత జనతాదళ్ తరపున కొప్పళ లోక్‌సభ ఎన్నికల బరిలో దిగారు. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ నుంచి బసవరాజ్ పాటిల్ అన్వరి, జనతాదళ్ నుంచి సిద్దరామయ్య పోటీపడ్డారు. అచ్యుత దేవరాయలతో పాటు మరో 10మంది స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేశారు. అంతకుముందు 1989లో జరిగిన ఎన్నికల్లో అన్వరీ తన సమీప ప్రత్యర్థి జనతాదళ్ హెచ్.జి.రాములును ఓడించారు. ఈ కారణంగా అప్పటి ప్రధాని చంద్రశేఖర్ ప్రభుత్వంలో ఆయన ఉక్కు, గనుల మంత్రిగా పనిచేశారు.



కొప్పళ లోక్‌సభ నుంచి కేంద్రమంత్రిగా పనిచేసిన ఏకైక ఎంపిగా ఉండిపోయారు. అందు చేత అన్వరి, సిద్దరామయ్యల పోటీ అప్పట్లో చాలా చర్చనీయాంశంగా మారింది. 1989లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో చాముండేశ్వరి నియోజకవర్గం నుండి పోటీ చేసిన ఓడిపోయిన సిద్దరామయ్య అనంతరం 1991లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కొప్పళ నియోజకవర్గం నుండి జనతాదళ్ తరపున పోటీ చేసి తన ప్రత్యర్థి అన్వరి చేతిలో 11,197 ఓట్ల తేడాతో ఓడిపోయారు. అనంతరం జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో వేరువేరు పార్టీల్లో పనిచేసిన సిద్దరామయ్య కాంగ్రెస్‌లో చేరి రెండో సారి కర్నాటక రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం ఆయన అదృష్టమే. ఆయన కొప్పళకు వచ్చిన ప్రతిసారి 1991 లోక్‌సభ ఎన్నికల సంఘటనలను గుర్తుచేసుకుని అప్పట్లో ఇక్కడి ప్రజలు చూపిన అభిమానాన్ని మిత్రులతో పంచుకుంటూ ఉంటారు.

దొడ్డ బసవేశ్వర స్వామిపై సూర్యకిరణాలు



బసవేశ్వరస్వామిపై పడుతున్న సూర్యకిరణాలు

కంప్లి, ఏప్రిల్ 10 : జిల్లాలో ప్రసిద్ధి గాంచిన దొడ్డ బసవేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం సాయంత్రం సూర్యకిరణాలు స్వామివారిపై పడటంతో భక్తులు భక్తితో పూజలు చేపట్టారు. 50 సంవత్సరాల క్రితం ఉగాది పండుగ రోజు దొడ్డ బసవేశ్వరస్వామిపై పడిన కిరణాలు తిరిగి 50 సంవత్సరాల అనంతరం ఉగాదిరోజున బసవేశ్వర స్వామిపై పడ్డాయని తెలిపారు. భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

రంజాన్ ప్రార్థనలకు ఈద్గా మైదానం సిద్ధం

బళ్లారి సిటీ. ఏప్రిల్ 10: ముస్లింలు రంజాన్ పండుగను గురువారం జరుపుకోనున్నారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేసిన ముస్లింలకు బుధవారం సాయంత్రం నెలవంక కనిపించడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ నే పథ్యంలో భాగంగా బళ్లారిలోని బడీ ఈద్గా (పెద్ద ఈద్గా స్థలం) వద్ద ప్రార్థనలకు సర్వం సిద్ధం చేశారు. నగర ఎమ్మెల్యే భరత్‌రెడ్డి ఈద్గాలో ప్రార్థనా స్థలాన్ని శుభ్రం చేయించారు. ఎమ్మెల్యే భరత్‌రెడ్డి ప్రార్థనలు చేసుకునేందుకు అనుకూలంగా అక్కడ చెట్లు, చెత్తా చెదారం తొలగించి ట్రాక్టర్ల ద్వారా నేలపై నీళ్లు చల్లించారు. మొత్తం మీద రంజాన్ పండుగకు ఈద్గా మైదానం సిద్ధమైంది. ఇతర ప్రాంతాల్లో ఉండే ఈద్గాలను కూడా ముస్లింల ప్రార్థనలకు అనుకూలంగా సిద్ధం చేశారు.



బళ్లారిలో రంజాన్ ప్రార్థనలకు సిద్ధమవుతున్న మైదానం

పండుగ సమయంలో విషాదం

నీటి కుంటలో పడి మృతి చెందిన యువకుడు



నీటి కుంటలో గాలిస్తున్న పోలీసులు



వెలికితీసిన కృష్ణ మృతదేహం

బళ్లారిరూరల్, ఏప్రిల్ 10 : బళ్లారి తాలుకాలోని మోకా సమీపంలో గల హడలిగి గ్రామంలో ఉగాది పండుగ రోజు సరదా గా నీటి కుంటలో స్నానం చేసేందుకు వెళ్లిన ముగ్గురు స్నేహితుల్లో ఒకరు మృతి చెందారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. వివరాల మేరకు హడలిగి గ్రామానికి చెందిన కృష్ణ, నాగేష్, అంజి అను ముగ్గురు స్నేహితులు ద్విచక్రవాహనంలో చెరువు వద్దకు వెళ్లి స్నానం చేసేందుకు చెరువులో దిగారు. రెండు నిమిషాలలోనే కృష్ణ కనిపించక పోవడంతో మిగతా స్నేహితులు చెరువులో అతడికోసం వెతికారు. విషయం గ్రామంలోని ప్రజలకు తెలియడంతో వారి బంధువులు తల్లిదండ్రులు చెరువు సమీపంలోకి వచ్చి ఎంత వెతికినా ఆచూకీ దొరకలేదు. దీంతో పోలీసులకు సమాచారం అందించడంతో రెస్క్యూటీమ్ బలగాలు చెరువులో గాలించి సాయంత్రం ఏడు గంటలకు మృతి చెందిన కృష్ణ మృతదేహాన్ని వెలుపలికి తీశారు. పండుగ సమయంలో విషాదం చోటు చేసుకోవడంతో కుటుంబం శోకసంద్రమైంది.

ద్వితీయ పీయూ ఫలితాల్లో బళ్లారి జిల్లాకు 29వ స్థానం

బళ్లారి గాంధీనగర్, ఏప్రిల్ 10: ఈ ఏడాది జరిగిన పియూ ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి, ఇందులో రాష్ట్ర స్థాయిలో బళ్లారి, విజయనగర (ఉభయ జిల్లాలు చేరి) 74శాతం ఉత్తీర్ణత సాధించి, రాష్ట్ర స్థాయిలో 29వ స్థానంలో నిలిచినట్లు కళాశాల విద్యాశాఖ (పియు) అసిస్టెంట్ డైరెక్టర్ టి.పాలాక్షి ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 1వ తేదీ నుంచి 22వ తేదీ వరకు జరిగిన పియూ పరీక్షలకు మొత్తం 28,026 మంది విద్యార్థులు హాజరుకాగా, అందులో 20,955 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. బళ్ళారి, విజయనగర ఉభయ జిల్లాలు మొత్తం 74.77శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. గత ఏడాది 69.55 శాతంతో రాష్ట్ర స్థాయిలో 27వ స్థానంలో నిలవగా, ప్రస్తుతం 29వ స్థానం లభించినట్లు తెలిపారు. కొట్టూరు పియు కళాశాలకు చెందిన కవిత 596 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించగా, అదే కళాశాలకు చెందిన విద్యార్థి 594 మార్కులు సాధించి జిల్లాలో రెండో స్థానం, రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంకు సాధించినట్లు తెలిపారు. వీరితో పాటు 593 మార్కులు సాధించిన పి.వీరేష్ రాష్ట్ర స్థాయిలో ఐదో ర్యాంకుతోపాటు 592 మార్కులు సాధించిన మానస.ఎన్, ఎ.అనుషాలు రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు సాధించారన్నారు. బళ్ళారి బిపిఎస్‌సి పియు కళాశాల విద్యార్థిని మనస్విని 592 మార్కులు సాధించి బళ్ళారి జిల్లాలో మొదటి స్థానంలో నిలవగా, ఇదే కళాశాల విద్యార్థి మోక్షా 591 మార్కులు సాధించి రెండో స్థానంలో నిలిచిందన్నారు. వీరితోపాటు అదిల్య లుంకర్, నందినిలు 590 మార్కులు సాధించారన్నారు. వీరితో పాటు హగరి బొమ్మనహళ్ళికి చెందిన యశ్వంత్ 592 మార్కులతో, బళ్ళారి నగరానికి చెందిన జ్ఞానామృత పియు కళాశాల విద్యార్థి దేవరాజు 590 మార్కులతో బళ్ళారి జిల్లాలో రెండో స్థానంలో నిలిచారన్నారు. జవాబు పత్రం జిరాక్స్ కాపీ కావాలనుకునే వారు ఈనెల 10 నుంచి ఏప్రిల్ 16 వరకు అర్జీ దాఖలు చేసుకునే అవకాశం ఉంటుందని, ప్రతి సబ్జెక్టుకు రూ 530లు ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. రీ వాల్యుయేషన్ కావాలనుకునే వారికి ఏప్రిల్ 15 నుంచి 20వ తేదీ వరకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. పరీక్షల్లో ఫెయిలైన వారు తిరిగి పరీక్షలు రాసేందుకు ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌డేట్ చేసుకునేందుకు ఏప్రిల్ 16వరకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. రూ 50లు ఫైన్‌తో ఏప్రిల్ 17వ తేదీ నుండి 18వ తేదీ వరకు అవకాశం కల్పిస్తున్నామని, విద్యార్థులు ఈ విషయాలను క్షుణ్ణంగా పరిశీలించాలని డిడి పియు ఒక ప్రకటనలో తెలిపారు.

బీపీఎస్ కళాశాలకు ఉత్తమ ఫలితాలు



మనస్విని మోక్ష నందిని ఆదిత్య

బళ్లారి సిటీ, ఏప్రిల్ 10: శ్రీమతి బసవరాజేశ్వరి మాస్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ బీపీఎస్‌సీ పియూ కళాశాల 2023-24 సంవత్సరపు ద్వితీయ పీయూసీలో కామర్స్ విభాగంలో మనస్విని 98.6శాతం(592/600), సైన్స్‌లో పవిత్ర 97.3(584/600) మార్కులు సాధించారు. ఈ కళాశాలలో మొత్తం 119 మంది విద్యార్థులు డిస్టింక్షన్‌లో ఉత్తీర్ణత సాధించగా 51మంది విద్యార్థులు వివిధ సబ్జెక్ట్‌ల్లో వందకు వంద మార్కులు సాధించి కళాశాలకు కీర్తి ప్రతిష్టలు తెచ్చారు. కళాశాలకు 95శాతం ఫలితాలు వచ్చినట్లు కళాశాల అధ్యక్షులు యశ్వంత్ భూపాల్, ప్రిన్సిపాల్ త్రిపురాంబ తెలిపారు. తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్య అందించడమే తమ సంస్థ ధ్యేయమని చెప్పారు.

మోషన్ పీయూ కళాశాల విద్యార్థుల ప్రతిభ

బళ్లారి గాంధీనగర్, ఏప్రిల్ 10: నగరంలో కొత్తగా ప్రారంభించిన మోషన్ పియు కళాశాలకు చెందిన ద్వితీయ పియు విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు మోషన్ లర్నింగ్ సెంటర్ చైర్మెన్ ఇ.జయచంద్రారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి మొత్తం 24మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, వీరిలో 8 మంది విద్యార్థులు డిస్టింక్షన్‌లు సాధించారు. మిగిలిన 16మంది ఫస్ట్‌క్లాస్‌లో పాసైనట్లు తెలిపారు. డిస్టింక్షన్ సాధించిన విద్యార్థుల్లో అంజు 600 మార్కులకు గాను 573 మార్కులు సాధించి కళాశాలకు టాపర్‌గా నిలవగా బి.సుష్మిత 570, యు.ఎం. మోహన్ కుమార్ 553, బి. కలమలనాథ్ 573, బి.స్నేహారెడ్డి 531, నయన్‌కుమార్ హెచ్.ఎం 528, మహ్మద్ అదిల్ 527, జి.భానుతెజ 510 మార్కులు సాధించి డిస్టింక్షన్‌లో ఉత్తీర్ణత చెందినట్లు తెలిపారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు, ఉపన్యాసకులకు, ప్రోత్సహించిన విద్యార్థుల తల్లితండ్రులకు అభినందనలు తెలియజేస్తున్నట్లు కళాశాల చైర్మెన్ జయచంద్రారెడ్డి ప్రకటనలో తెలిపారు.



ANJU 573/600 | B SUSHMITHA 570/600 | U M MOHAN KUMAR 553/600 | B KAMALANATH 537/600

SNEHA REDDY V 531/600 | NAYAN KUMAR H M 528/600 | MOHAMMED ADIL 527/600 | G BHANU TEJA 510/600

ఫలితాల్లో బెస్ట్ కాలేజీ ముందంజ



బళ్లారి సిటీ, ఏప్రిల్ 10: నగరంలోని బెస్ట్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. కాలేజ్ మొత్తం 700 విద్యార్థులు 96.5శాతం ఫలితాలు సాధించారని కాలేజ్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరావు తెలిపారు. దీనిలో 210 మంది డిస్టింక్షన్‌లో 415 ప్రథమ, 51మంది ద్వితీయ స్థానంలో ఉత్తీర్ణులయ్యారన్నారు. సైన్స్ విభాగంలో ప్రదీప్ పాటిల్ 588/600, మధుమతి 582, తేజు-582, బసవలీలా 578, ఆదర్శ 577, అనిల్ కుమార్-577, ఇందుధర 577, వినుతా 576, పాటిల్ సవితా 574, మణికంఠ0572, నాగరాజ్ 571, వాణిజ్య విభాగంలో భువన్ 586/600, యంకనగౌడ మేటి 576 అత్యుత్తమ ఫలితాలు సాధించారని కాలేజ్ ప్రిన్సిపాల్ తెలిపారు. బెస్ట్ సంస్థ అధ్యక్షులు కోనంకి రామప్ప, ఉపాధ్యక్షులు కోనంకి తిలక్‌కుమార్ ,కార్యదర్శి శ్రీనివాసులు,ఉప ప్రాచార్యులు శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

జ్ఞానామృత కళాశాలకు పీయూ ఫలితాల్లో 9వ ర్యాంకు

బళ్లారి గాంధీనగర్, ఏప్రిల్ 10: నగరంలోని జ్ఞానామృత కళాశాలకు చెందిన పియు విద్యార్థి దేవరాజ్ సైన్స్ విభాగంలో 590 మార్కులు సాధించి బళ్ళారి జిల్లాలో మొదటి స్థానంలో నిలవడంతో పాటు రాష్ట్ర స్థాయిలో 9వ ర్యాంకు సాధించినట్లు కళాశాల పాలనామండలి అధ్యక్షులు ఎం.జి.గౌడ ఒక ప్రకటనలో తెలిపారు. రాయచూరు జిల్లా సింధనూరు తాలూకా, దిద్దగి గ్రామానికి చెందిన దేవరాజ్ మొదటి నుంచి కన్నడ మీడియంలో విద్యను అభ్యసించడం గమనార్హం. పియు సైన్స్ విభాగంలో 600 మార్కులకు గాను 590 మార్కులు సాధించి జిల్లాకు కీర్తి తెచ్చినట్లు వివరించారు. కళాశాల గత నాలుగేళ్ళుగా జిల్లా స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ వస్తోందన్నారు. ఈ ఏడాది జరిగిన పియు పరీక్షల్లో కళాశాలకు చెందిన విద్యార్థి రాష్ట్ర స్థాయిలో 9 ర్యాంకు సాధించి జిల్లాలో విద్యారంగంలో జ్ఞానామృత కళాశాల దూసుకెళ్లేటట్లు చేసినట్లు తెలిపారు. అత్యుత్తమ విజయం సాధించిన విద్యార్థి దేవరాజ్‌కు జ్ఞానామృత కళాశాల మండలి అభినందనలు తెలిసింది.



విద్యార్థి దేవరాజు

హోసూరు జోన్

బీజేపీకి మద్దతుగా అన్నాడీఎంకే

నిరసనగా పార్టీ కార్యదర్శి పదవికి ఎస్‌టీ కుమార్ రాజీనామా

హోసూరు, ఏప్రిల్ 10: కర్ణాటక రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపినప్పుడు అన్నాడీఎంకే పార్టీ నాయకత్వం బీజేపీకి మద్దతు ఇచ్చిందని, ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికల్లో కూడా బీజేపీకి పరోక్షంగా అన్నాడీఎంకే మద్దతు ఇస్తోందని కర్ణాటక అన్నాడీఎంకే కార్యదర్శి ఎస్‌టీ కుమార్ ఆక్రోశం వ్యక్తం చేశారు. బుధవారం హోసూరులో మీడియాతో మాట్లాడుతూ తన పదవికి రాజీనామా చేస్తున్నానని అయితే పార్టీలోనే కొనసాగుతానన్నారు. గతంలో బెంగళూరు కార్పొరేషన్‌లో 9 మంది కౌన్సిలర్లు విజయం సాధించారన్నారు. కర్ణాటకలో గత అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే పోటీ చేయలేదన్నారు. పోటీ చేసేందుకు నామినేషన్ పత్రాలు ఇచ్చినప్పుడు చివరి క్షణంలో బీజేపీకి మద్దతుగా అన్నాడీఎంకే తరపున నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకున్నారన్నారు. ఈసారి 2024 సార్వత్రిక ఎన్నికల్లో కర్ణాటక రాష్ట్ర అన్నాడీఎంకే తరపున పార్లమెంటరీ నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకు నాయకత్వం అనుమతి ఇచ్చినా బీజేపీ కార్యకర్తలు కూడా తనను అడ్డుకుంటున్నారన్నారు. అందుకే రాష్ట్ర అన్నాడీఎంకే రాష్ట్ర కార్యదర్శి బాధ్యతల నుంచి నేను తప్పుకుంటానన్నారు. అన్నాడీఎంకే పార్టీని వీడలేదని స్పష్టం చేశారు.

రూ.25లక్షల నగదు స్వాధీనం

హోసూరు(క్రైం) ఏప్రిల్ 10: లోక్‌సభ ఎన్నికలలో పోలింగ్ సమీపిస్తుండడంతో కృష్ణగిరి జిల్లాలో సహా ఎటుచూసినా తనిఖీలు ముమ్మరంగా సాగుతున్నాయి. కృష్ణగిరి జిల్లా తమిళనాడు, కర్ణాటక సరిహద్దులో ఉండడంతో ప్రజలను ప్రలోభ పరిచేలా డబ్బులు, బహుమతులు, ఇవ్వకుండా ఉండేందుకు ఎన్నికల స్క్వాడ్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. జూజూవాడీ, కగ్గనూరు, సంపంగిరి, సరిహద్దు, గుమ్మళాపురం, అందివాడి సరిహద్దు ప్రాంతాలలో 24 గంటలు తనిఖీలు కొనసాగుతున్నాయి. మంగళవారం రూ.25 లక్షల 2 వేల నగదును స్వాధీనం చేసుకుని సబ్ కలెక్టర్‌కు అప్పగించారు.



స్వాధీనం చేసుకున్న నగదుతో అధికారులు

పీయూ ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థినులు

రాయచూరు, ఏప్రిల్ 10: ద్వితీయ సంవత్సరం పీయూసీ ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి.. జిల్లాకు చెందిన ముగ్గురు విద్యార్థినులు తమ ప్రతిభతో రాష్ట్రస్థాయి గుర్తింపు పొందారు. స్థానిక ప్రమాణ కళాశాలకు చెందిన కీర్తనా డాక్టర్ మనోహర్ పత్తార్ విజ్ఞాన విభాగంలో 600కుగాను 588 మార్కులు పొంది 98 శాతంతో అగ్రగామిగా నిలించింది. పీసీఎంబీ సబ్జెక్ట్‌ల్లో 99.25 శాతం సాధించినట్లు కళాశాల అధ్యాపకులు తెలిపారు. శాహీన్ కళాశాలకు చెందిన సైన్స్ విద్యార్థిని తన్వీల్ బేగం నూర్‌భాషా హొసమని 97.6 శాతంతో తన ప్రతిభను చాటారు. ఆమె గణితం, బయోసైన్స్ సబ్జెక్టుల్లో 100 శాతం మార్కులను సాధించింది. దీంతో పాటు ఆర్ట్స్ విభాగంలో రాయచూరు తాలూకాలోని మటమారి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థిని స్వాతి 584 మార్కులను సాధించి జిల్లాలో అగ్రస్థానంలో నిలిచింది.



కీర్తనా డాక్టర్ మనోహర్ పత్తార్ తన్వీల్ బేగం స్వాతి

శ్రీశైల భక్తులకు సేవ అభినందనీయం

రాయచూరు, ఏప్రిల్ 10 : శ్రీశైలానికి పాదయాత్రగా వెళ్లి తిరిగి వస్తున్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని సిటింగ్ ఎంపీ, లోకసభ బీజేపీ అభ్యర్థి రాజా అమరేశ్వర్ నాయక్ అన్నారు. జిల్లా వీరశైవ సమాజం ఆధ్వర్యంలో డ్యాడి కాలనీ ఈశ్వర ఆలయం వద్ద ఆలయ కమిటీతో కలిసి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎంపీ బుధవారం ప్రారం భించారు. రాయచూరులో అన్న దానం నిర్వహించడం మార్గదర్శకం కావాలన్నారు.



అన్నదానం చేస్తున్న అమరేశ్వర్ నాయక్

వశిష్ట కళాశాల విద్యార్థుల ప్రతిభ



చిన్మయి సాయిదేవ హర్షిత్ సంజన ఉత్కర్ష హఫీజా రితేశ్‌కుద్రేమోతి



ఆసిని శరత్ రాధికా కాందార్ రుహ్మాఅహమ్మద్

బళ్లారి సిటీ, ఏప్రిల్ 10: 2024 ద్వితీయ పీయూసీ వార్షిక పరీక్షల్లో వశిష్ట కళాశాల విద్యార్థులు విజయం సాధించి బళ్లారి జిల్లాలో నాలుగో సంవత్సరం కూడా ఉత్తమ ఫలితాలు సాధించి కాలేజీ కీర్తిపతాకాన్ని ఎగరవేశారని కాలేజ్ ప్రిన్సిపాల్ రమేశ్ రెడ్డి తెలిపారు. కుమారి చిన్మయి 587/600 మార్కులతో బళ్లారి జిల్లాలో ప్రథమ స్థానం సాధించిందని తెలపడానికి సంతోషిస్తున్నామని అన్నారు. సాయిదేవ హర్షిణి 585/600, సంజనా 580/600, ఉత్కర్ష 580, హఫీజా 580, రితేశ్ కుదిమోతి 580, హాసిని 577, శరత్‌రెడ్డి 575, రాధికా కాండ్రె 575, రుమా అహ్మద్ కట్టబాడి 575 మార్కులు సాధించారన్నారు. డిస్టింక్షన్ 233, ప్రథమ క్లాస్-169, ద్వితీయ క్లాస్ 04, మొత్తం 98.54శాతాన్ని సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, కాలేజీ ఉపన్యాసకులకు, పాలకమండలికి, సిబ్బందికి సహకారం అందించిన వారికి రమేశ్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

అత్యుత్తమ ఫలితాలు సాధించిన సత్యం కళాశాల

బళ్లారి సిటీ, ఏప్రిల్ 10: 2024 లోజరిగిన పియూసీ ద్వితీయ పరీక్షల్లో బళ్లారి సత్యం పియూ కాలేజీ దావణగెరె సర్.ఎం.వి. సహయోగంతో మొదటి సంవత్సరంలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించింది. మొత్తం 86మంది విద్యార్థులు పరీక్ష రాయగా 37మంది విద్యార్థులు డిస్టింక్షన్. 22మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. సైన్స్ విభాగంలో అనిశ్ 581/600, సుదీక్ష 580/600, నమస్యా 575/600 మార్కులతో వందశాతం ఫలితాలు సాధించారని, ఆ విద్యార్థులను కాలేజ్ కార్యదర్శి జగదీశ్ , సర్.ఎం.వి. ఎడ్యుకేషన్ ట్రస్టు ఉపాధ్యక్షులు సురేశ్‌కుమార్, కాలేజ్ ప్రాచార్యులు, బోధక సిబ్బంది అభినందించారు.



G.S. ANEESH SUDHEEKSHA NAMASYA

నేటి ప్రముఖులు

పోర్ట్రైట్ ఆర్టిస్ట్ కే.శే. శంకరనారాయణ కాయ్...

కస్తూర్బా గాంధీ (జయంతి)



కస్తూరిబాయి (కస్తూర్బా) గాంధీ 1869 ఏప్రిల్ 11న గుజరాత్ రాష్ట్రం పోర్‌బందర్‌లో జన్మించారు. భర్త మహాత్మా గాంధీతో కలసి స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. దక్షిణాఫ్రికా ప్రవాస భారతీయ జీవన పోరాటంలోనూ పాల్గొన్నారు. కులమత భేదాలు లేకుండా స్వాతంత్ర్యపోరాటంలో పురుషులతో సమానంగా పాల్గొనాలని మహిళలకు పిలుపునిచ్చారు. నిరాహారదీక్ష, ఇతర సందర్భాలలో భర్తతోపాటు ఆమె కూడా పలుమార్లు అరెస్టు అయ్యారు. స్వాతంత్ర్యం రాకమునుపే 1944 ఫిబ్రవరి 22న కన్నుమూశారు.

కేఎల్ సైగల్ (జయంతి)



కుందన్‌లాల్ సైగల్ 1904 ఏప్రిల్ 11న జమ్మూలో పంజాబీ కుటుంబంలో జన్మించారు. గాయకుడు, నటుడు. హిందీ సినీరంగంలో తొలి సూపర్‌స్టార్ ఆయనే. గాయకుడిగా తనదైన శైలిలో రాణించారు. ఆయన బాటలోనే మొహమ్మద్ రఫీ, లతా మంగేశ్కర్, కిశోర్ కుమార్, ముకేశ్ తదితరులు సాగారనడంలో అతిశయోక్తి లేదు. 15ఏళ్ల కెరీర్‌లో 36 సినిమాలలో నటించి 185 పాటలు పాడారు. భజనలు, గజల్స్ పాటలు సైతం పాడారు. 1947 జనవరి 18న కన్నుమూశారు.

డాక్టర్ పియర్స్ సెల్లర్స్ (జయంతి)




పియర్స్ జాన్ సెల్లర్స్ 1955 ఏప్రిల్ 11న ఇంగ్లండ్ దేశం క్రోబరో ప్రాంతంలో జన్మించారు. బ్రిటీష్ - అమెరికన్ వాతావరణ శాస్త్రవేత్త. నాసాలో పేరొందిన వ్యోమగామిగాను, డైరెక్టర్‌గాను వ్యవహరించారు. మూడు స్పేస్ షటిల్ మిషన్స్‌లో పాల్గొన్నారు. 2011లో నాసా ఆస్ట్రోనాట్ కార్ప్స్ నుంచి రిటైరయ్యారు. ఆఫీసర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది బ్రిటీష్ ఎంపైర్ (ఓబీఈ)గా ఇతర హోదాలలోనూ కొనసాగి పలు అవార్డులు పొందారు. 2016 డిసెంబరు 23న కన్నుమూశారు.

రామనాథన్ క్రిష్ణన్ (పుట్టినరోజు)



'పద్మభూషణ్' గ్రహీత రామనాథన్ క్రిష్ణన్ 1937 ఏప్రిల్ 11న తమిళనాడు రాష్ట్రం నాగర్ కోయిల్ ప్రాంతంలో జన్మించారు. 1950-60లలో టెన్నిస్ క్రీడాకారుడిగా రాణించారు. 1954లో యువకుల సింగిల్స్‌లో వింబుల్డన్ టైటిల్‌ను సాధించిన ఆసియా క్రీడాకారుడు. 1960, 61లలో రెండుసార్లు వింబుల్డన్‌లో సెమీ ఫైనల్స్ వరకు ఆడారు. వరల్డ్ నెంబరు 6 ర్యాంకింగ్ గుర్తింపు పొందారు. తనదైన క్రీడాశైలితో 'టచ్ టెన్నిస్'గా రాణించారు. 1953-75 మధ్య డేవిస్ కప్‌లో ప్రాతినిథ్యం వహించారు. ఆలిండియా ఛాంపియన్స్ ఆరుసార్లు కైవశం చేసుకున్నారు. పద్మశ్రీ, అర్జున అవార్డు ఇతర పురస్కారాలు అందుకున్నారు.

భారతీ తీర్థ మహాస్వామి (పుట్టినరోజు)



జగద్గురు భారతీ తీర్థ మహాస్వామి 1951 ఏప్రిల్ 11న మచిలీపట్నం ప్రాంతంలో జన్మించారు. పూర్వాశ్రమంలో ఆయన పేరు సీతారామ ఆంజనేయులు. కర్ణాటక రాష్ట్రం చిక్కమగళూరు జిల్లాలోని శృంగేరీ శారదా పీఠం 36వ పీఠాధిపతిగా కొనసాగుతున్నారు. వేదాలను శాస్త్రాలను ఔపోసన పట్టారు. అభినవ విద్యాతీర్థ స్వామిజీ తర్వాత శృంగేరీ శారదా మఠం బాధ్యతలు స్వీకరించారు. గురువు ఆదిశంకరాచార్యుల బాటలో అద్వైంత సిద్ధాంతాలతోపాటు సనాతన ధర్మ ఉద్ధరణకు కృషి చేస్తున్నారు.

బాబ్ హారిస్ (పుట్టినరోజు)



రాబర్ట్ బ్రిన్లీ జోసెఫ్ హారిస్ 1946 ఏప్రిల్ 11న జన్మించారు. బీబీసీలో సంగీత వ్యాఖ్యాతగా రాణించారు. విస్పరింగ్ బాబ్ హారిస్‌గా పేరొందారు. అమెరికానా మ్యూజిక్ అసోసియేషన్ సమర్పించే కార్యక్రమంలో 50ఏళ్ల పాటు సేవలందించి శ్రోతలను అలరించారు. 'టైమ్ అవుట్' అనే పత్రిక సంస్థాపకులు. యూకే హెరి టేజ్ అవార్డు, మోజో మెడల్ తదితర పురస్కారాలు అందుకున్నారు. 2011లో ఆర్డర్ ఆఫ్ ది బ్రిటీష్ ఎంపైర్ (ఓబీఈ) గౌరవం, 2017లో సీఎంఏ ఇంటర్నేషనల్ బ్రాడ్‌కాస్టర్ ఆఫ్ ది ఇయర్ పురస్కారం అందుకున్నారు.

బీజేపీ-జేడీఎస్ అభ్యర్థులకు ఆదిచుంచనగిరి స్వామీజీ ఆశీస్సులు

బెంగళూరు, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): బీజేపీ - జేడీఎస్ పార్టీ లోక్‌సభ అభ్యర్థులు ఆదిచుంచనగిరి మఠాధిపతి నిర్మలానందనాథ స్వామీజీ ఆశీస్సులు పొందారు. బుధవారం జేడీఎస్‌నేత కుమారస్వామి, బీజేపీ ప్రతిపక్షనేత అశోక్‌ల నేతృత్వంలో స్వామీజీను కలిశారు. అభ్యర్థులు డాక్టర్ సీఎన్ మంజునాథ్, శోభాకరంద్లాజె, యదువీర్, తేజస్విసూర్య, పీసీ మోహన్ సహా తొలివిడత పోలింగ్ జరిగే 14 స్థానాల అభ్యర్థులు ఉన్నారు. మఠంకు చేరుకున్న అభ్యర్థులు స్వామీజీ పాదాలకు నమస్కరించారు. అనంతరం స్వామీజీ ఆశీస్సులు పొందారు.

సంచలనం కలిగించిన డీకే శివకుమార్ వ్యాఖ్యలు

బీజేపీ - జేడీఎస్ ఉమ్మడి అభ్యర్థులు ఆదించుంచనగిరి మఠాధిపతి ఆశీస్సులు పొందిన విషయమై డీసీఎం డీకే శివకుమార్ మాట్లాడుతూ ఇటీవల కాంగ్రెస్ అభ్యర్థులు స్వామీజీను కలిశారని ప్రస్తుతం బీజేపీ - జేడీఎస్ అభ్యర్థులు వెళ్ళారన్నారు. స్వామీజీను ఎవరు కలిసినా విభూతి పెడతారని, ఆశీస్సులు అందిస్తారన్నారు. స్వామీజీ ఎవరి పరం కాదన్నారు. మా ఒక్కలిగ ముఖ్యమంత్రిని అప్పట్లో బీజేపీ వారు కిందకు దించారుకదా అది అడిగే శక్తి స్వామీజీకు ఉందో లేదో తెలియదని అన్నింటినీ దాచి ఉంచలేము కదా అంటూ డీకే శివకుమార్ వ్యాఖ్యానించారు. కుమారస్వామికి ఆయన మాటలపైనే నిలకడ ఉండదన్నారు. ఆయన ఎవరిని విమర్శించలేదు చెప్పండి అంటూ ప్రశ్నించారు. మేకెదాటు ప్రాజెక్టు గురించి గతంలో విమర్శించారు, ప్రస్తుతం మద్దతు అంటారు. యడియూరప్ప గురించి కూడా మాట్లాడారని ఆయనను ఎవరూ సీరియస్‌గా తీసుకోరన్నారు. ఒక్కలిగ సీఎంను పదవి నుంచి కిందకు దించింది వారేన ఆ తర్వాత సిద్దరామయ్యపై ఆరోపణలు చేస్తారని వీటి పట్ల సమాజానికి చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఒక్కలిగ కులస్తులు, ఒక్కలిగ స్వామీజీలు అమాయకులు కారన్నారు.

జేడీఎస్ ఒక్కసీటూ గెలవదు

ప్రస్తుత ఎన్నికలలో జేడీఎస్ ఒక్కసీటు కూడా గెలువదని సవాల్ చేశారు. నేను గిఫ్టుఓచర్‌లు పంచుతానే, మాంసాహార విందు ఏర్పాటు చేస్తానో కానీ మండ్య, హాసన్, బెంగళూరు గ్రామీణ, కోలార్ స్థానాలలో గెలిచి తీరుతామని సవాల్ విసిరారు. అధికారంలో ఉన్నప్పుడు స్వామీజీను రాజకీయంగా వాడుకోలేదన్నారు. కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను కలిసి రాజకీయ అంశాలపై చర్చలు జరిపానన్నారు. శుక్రవారం కలబురగి అభ్యర్థి రాధాకృష్ణ నామినేషన్ దాఖలు చేస్తారని అందుకు ఖర్గే హాజరవుతారని నేను వెళతానన్నారు.

ఓటమి భయంతోనే డీకే శివకుమార్ వ్యాఖ్యలు : అశోక్



స్వామిజీతో బీజేపీ, జేడీఎస్ అభ్యర్థులు

లోక్‌సభ ఎన్నికలలో ఓటమి భయంతోనే డీకే శివకుమార్ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారంటూ ప్రతిపక్షనేత అశోక్ మండిపడ్డారు. ఆదిచుంచనగిరి స్వామీజీ సమాజం కోసం జీవితాన్ని త్యాగం చేసినవారన్నారు. స్వామీజీ పట్ల గర్వంగా మాట్లాడటం సరికాదన్నారు. స్వామీజీను రాజకీయాలలోకి లాగడం సరికాదన్నారు. మఠం ఏదైనా అన్నికులాలు, మతాలకు చెందినదన్నారు. కాంగ్రెస్ వారు వెళితే సవ్యమని అదే బీజేపీ వారు వెళితే ఏదో జరుగుతుందనే ఆలోచన సరికాదన్నారు. ఇకనైనా సవ్యంగా ఆలోచన చేయాలని సూచించారు.

ఆలంబగిరిలో విశేష పూజలు



విశేష పూజల్లో కైవార ధర్మాధికారి డాక్టర్ ఎంఆర్ జయరాం తదితరులు

చింతామణి, ఏప్రిల్ 10: తాలూకాలోని పురాతన క్షేత్రమైన ఆలంబగిరిపై లక్ష్మీ వెంకటరమణస్వామి ఆలయంలో క్రోధి నామసంవత్సరాన్ని పురస్కరించుకుని మంగళవారం విశేషపూజలు నిర్వహించారు. కైవార ధర్మాధికారి డాక్టర్ ఎంఆర్ జయరాం సహా పలువురు పాల్గొన్నారు. ఉత్సవమూర్తికి విశేష అలంకరణ చేశారు. గ్రామం సహా చుట్టుపక్కల గ్రామాల వారు పండుగ వంట చేసుకుని ఆలయ ప్రాంగణానికి చేరుకోవడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. అర్చక బృందం పంచాంగ శ్రవణం చేశారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఆలయాల్లో విశేష పూజలు

శిడ్లఘట్ట, ఏప్రిల్ 10: క్రోధి నామసంవత్సరాన్ని పురస్కరించుకుని పట్టణం సహా తాలూకా వ్యాప్తంగా అనేక ఆలయాల్లో మంగళవారం విశేషపూజలు కొనసాగాయి. పలువురు పంచాంగ శ్రవణం వినిపించారు. భక్తులు కూడా పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. నగరేశ్వర దేవాలయంలో వెంకటరమణశాస్త్రి, ఆయన కుమారుడు మంజునాథస్వామి పంచాంగ శ్రవణం చేశారు. నగర్త మండలి అధ్యక్షుడు శివశంకర్, నగరసభ మాజీ సభ్యుడు నాగరాజ్, మల్లికార్జున్, కేఎం వినాయక, తదితరులు పాల్గొన్నారు. అలాగే వాసవి రోడ్డులోని లక్ష్మీవెంకటేస్వామి ఆలయం, ఉల్లూరుపేట భజన మందిరంలోనూ, ఇతర ఆలయాలలోనూ పంచాంగశ్రవణం చేశారు.

ఆర్ఎస్ఎస్ సేవకుడు కాంగ్రెస్‌లో చేరిక



కాంగ్రెస్‌లో చేరిన నింగబసప్ప బాణద్

బెంగళూరు, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): ఆర్ఎస్ఎస్ స్వయంసేవకుడు ఒకరు అదే యూనీఫారంలోనే కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎన్నికల వేళ రాజకీయ పార్టీలు మారడం మంత్రులుగాను ఎంపీలు, ఎమ్మెల్యేలుగా వ్యవహరించిన వారు అవకాశం కోసం వెళుతుంటారు. కానీ ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులంటే సిద్ధాంతాలను పాటించేవారనేది తెలిసిందే. గదగ్‌కు చెందిన నింగబసప్ప బాణద్ అనే వ్యక్తి ఆర్ఎస్ఎస్ సేవకులు ధరించే నిక్కర్, షర్టుతోనే వెళ్ళి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. నరగుందలో బుధవారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో రోణ తాలూకా మెణసగి గ్రామ నివాసి 30 ఏళ్ళుగా ఆర్ఎస్ఎస్ స్వయం సేవకుడిగా వ్యవహరిస్తున్న నింగబసప్ప బాణద్ మాజీ ఎమ్మెల్యే నంజయ్యనమఠ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా జౌళి, చక్కెరశాఖల మంత్రి శివానంద్ పాటిల్ కూడా ఉన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ సిద్ధాంతాలు కలిగిన వాడినని అయితే ఇటీవల బీజేపీ నేతలు అబద్ధాలు చెబుతున్నారని జీర్ణించుకోలేక కాంగ్రెస్‌లో చేరానని నింగబసప్ప పేర్కొన్నారు.

ధారవాడ కాంగ్రెస్ అభ్యర్థిని ఎంపిక చేసిందే కేంద్రమంత్రి జోషి

» మరో బాంబు పేల్చిన దింగాలేశ్వర స్వామీజీ

బెంగళూరు, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): ధారవాడ లోకసభ నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేయదలిచిన శిరహట్టి జగద్గురు ఫక్కీరేశ్వర మఠాధిపతి దింగాలేశ్వరస్వామి మరోబాంబు పేల్చారు. ధారవాడ కాంగ్రెస్ అభ్యర్థిని ఎంపిక చేసింది కేంద్రమంత్రి, బీజేపీ అభ్యర్థి ప్రహ్లాద్ జోషియేనని ఆరోపించారు. దావణగెరె జిల్లా హరిహర తాలూకా వీరశైవలింగాయత పంచమశాలి పీఠాధిపతి వచనానందస్వామీజీని భేటీ అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఇప్పటివరకు ఏ పార్టీ నన్ను రాజకీయాల విషయమై కలవలేదన్నారు. అటువంటి ఆహ్వానం వస్తే భక్తులతో చర్చించి నిర్ణయం తీసుకుంటానన్నారు. కొంతమంది మఠాధిపతులను ప్రహ్లాద్‌జోషి బెదిరించి ఆరోపణలు చేయిస్తున్నారన్నారు. ధారవాడ ఎలెక్షన్ మ్యాచ్‌ఫిక్సింగ్ అని, కాంగ్రెస్ అభ్యర్థిని ఎంపిక చేసింది జోషినే అన్నారు. లింగాయతలు, లింగాయత స్వామిజీల పట్ల తప్పుడు ప్రచారం చేసుకుంటూ జోషి వచ్చారన్నారు. మా మఠం ఉన్నచోటే మాకు వ్యతిరేకమైనవారిని పోటీ చేయిస్తున్నారన్నారు. వచనానందస్వామి మాట్లాడుతూ స్వామిజీ ఎన్నికల్లోకి రావడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.

ఉత్తమ మార్కులు సాధించిన దీక్ష విద్యార్థులు



విద్యార్థుల బృందం హర్షం

బెంగళూరు, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): పీయూ ఫలితాలలో దీక్ష విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారు. 12మంది విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారు. అనంతరాఘవ్ పై 595/600, నేహ ప్రభు 594, సాయిలేఖ 593, సిద్దార్థ 592, చేతన్ ఎస్‌కే 592, నిరుత్ 591, రుషిల్‌గౌడ 590, రామకృష్ణ 590, సించన 589 మార్కులు సాధించారు. సైన్స్ అండ్ కామర్స్ విభాగంలో నిషా 590, హర్షిక 590, రేఖ 588, షంషుద్దీన్ 588 మార్కులు పొం దారు. రాష్ట్రస్థాయిలో నాల్గవ ర్యాంకు సాధించిన అనంతరాఘవ్‌పై మాట్లాడుతూ పీయూతో పాటు జేఈఈ కోసం శిక్షణ పొందానని ఇక్కడి అధ్యాపకుల మార్గదర్శకంతో ఉత్తమ మా ర్కులు సాధించానన్నారు. నేహప్రభు మాట్లాడుతూ పీయూతోపాటు జేఈఈ మెయిన్‌లో 99.59 పర్సంటైల్ స్కోర్ సాధించానని ఇదంతా ప్రణాళికాబద్ధమైన బోధనతోనే సాధ్యమైందన్నారు.

చికెన్ కోసం ఎగబడ్డ మాంసప్రియులు



క్యూలో వేచియున్న ప్రజలు

బంగారపేట, ఏప్రిల్ 10: ఉగాది పండుగ మరుసటి రోజు ఆచరించే హొసతొడకు రోజున మాంసప్రియులు ఎగబడ్డారు. బుధవారం ఉదయం నుంచి మటన్‌స్టాల్ వద్ద ప్రజలు క్యూలో వేచి ఉండడం గమనార్హం. మటన్, చికెన్ కోసం క్యూ కట్టి కొనుగోలు చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో కూడా హొసతొడకు ఆచరిస్తున్నారు. పండుగ రోజు శాకాహారానికి పరిమితం కావడం సామాన్యం. పండుగ మరుసటి రోజు మాంసాహారం వంటకాలు చేస్తుంటారు. ఇందులో భాగంగా మటన్ కైమా, కరీ, చాప్స్, చికెన్ కబాబ్, చిల్లి చికెన్, చికెన్ కైమా వంటివి చేస్తుంటారు. వారి అభిరుచులకు అనుగుణంగా చికెన్, మటన్ ఆరగిస్తుంటారు. ఇలా పండుగ వాతావరణం మరుసటి రోజు కూడా కొనసాగింది.

మాంసాహార ప్రియులు ఖుష్

విజయపుర, ఏప్రిల్ 10: ఉగాది మరుసటి రోజు ఆచరించే హొసతొడకు కోసం మటన్ స్టాల్స్ వద్ద సందడి నెలకొంది. చికెన్, మటన్ కోసం ప్రజలు బుధవారం ఉదయం నుంచే క్యూలో నిలబడి కొనుగోళ్లు చేశారు. అలాగే మద్యం దుకాణాల వద్ద కూడా సందడి నెలకొంది. కాగా ఉదయం 10 గంటల తర్వాత బస్టాండ్, బజార్ రోడ్డు, చన్నరాయపట్టణ సర్కిల్ తదితర కూడళ్ల సంచారం లేక బోసిపోయాయి.

ఉద్యోగంతోపాటు ఉల్లాసం కూడా ముఖ్యమే

» అసెంట్ ఎస్కలేటర్ చైర్మన్ అరుణ్



విజేతలతో నిర్వాహకులు, అతిథులు

బెంగళూరు, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగం ఒత్తిడిలో శారీరక శ్రమకు గురవుతారని అప్పుడప్పుడు ఉల్లాసం ముఖ్యమేనని అసెంట్ లిఫ్ట్ అండ్ ఎస్కలేటర్స్ చైర్మన్ అరుణ్ కోవూరు అభిప్రాయపడ్డారు. సూర్య ఎలివేటర్స్ సిస్టమ్స్, ఆర్వే స్పోర్ట్స్ కార్నివాల్ పేరిట ఉద్యోగులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు.

ద్విచక్రవాహనదారుడిని కాపాడిన పోలీసులు



ఆసుపత్రిలో సహాయక చర్యల్లో పోలీసులు

చింతామణి, ఏప్రిల్ 10: చింతామణి - బెంగళూరు రాష్ట్ర రహదారిపై పెరమాచనహళ్ళి వద్ద యమహా బైక్ అదుపు తప్పి కిందపడిన వ్యక్తిని హొయ్సళ 112 పోలీసులు కాపాడారు. సరిహద్దులోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు జిల్లా తిరుపతి గ్రామీణ ప్రాంతంలో పెరూరుకు చెందిన వేములు ప్రసాద్ (27) బెంగళూరు ప్రైవేట్ కంపెనీ ఉద్యోగి. బుధవారం ఇతను పెరూరుకు వెళ్తుండగా ప్రమాదవశాత్తు అదుపు తప్పి కిందపడ్డాడు. హొయ్సళ 112 వాహనాన్ని నడుపుతున్న ఏఆర్ఎస్ఐ వెంకటరెడ్డి, కానిస్టేబుల్ సురేశ్‌లు ప్రమాదాన్ని గుర్తించారు. వెంటనే స్థానికుల సాయంతో అతడికి ఊపిరి ఆడేలా చేశారు. తలకు తీవ్రమైన గాయాలు కావడంతో బెంగళూరు నిమ్హాన్స్ ఆసుపత్రికి తరలించారు. ఏఆర్ఎస్ఐ వెంకటరెడ్డి మాట్లాడుతూ వాహనానికి ముందు వెనుక అమర్చిన కెమెరాల ద్వారా ప్రమాదాన్ని గుర్తించగలిగామన్నారు. కాగా ప్రమాదాలకు కొంత నిర్లక్ష్యం, అతి వేగం కూడా కారణమవుతున్నాయన్నారు. ప్రయాణీకులు కనీస జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాల బారిన పడకుండా చూడవచ్చునన్నారు. అత్యవసర వేళల్లో ప్రమాదాలకు సంబంధించి ప్రయాణీకులు 112కు ఫోన్ చేయడం ద్వారా ప్రమాదాల బారినుంచి హొయ్సళ పోలీసులు తప్పక స్పందిస్తారన్నారు. రహదారిపై ప్రమాదాల నియంత్రణకు 112 నిరంతరం పనిచేస్తోందన్నారు. 24 గంటలు ఈ సేవలు ఉంటాయన్నారు.

సీఎంకు వ్యతిరేకంగా తప్పుడు కథనం

» ఈసీకి ఫిర్యాదు

బెంగళూరు, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): హిందువుల ఓట్లు మాకు వద్దంటూ సీఎం సిద్దరామయ్య వ్యాఖ్యానించినట్టు ఓ పత్రికలో ప్రచురితమైన విధంగా నకిలీ కథనంపై ఎన్నికల కమిషన్‌కు కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేసింది. ఓ కన్నడ పత్రికలో ప్రచురితమైనట్టుగా సోషల్ మీడియాలో మంగళవారం హల్‌చల్ చేసింది. ఇదే విషయమై సీఎం సిద్దరామయ్య బుధవారం ఎక్స్ ద్వారా వివరణ ఇచ్చారు. నాపై వ్యతిరేక కథనం ఎందుకు వచ్చిందో తెలియదని, నేను అలాంటి వ్యాఖ్యలు చేయలేదని, బీజేపీ కృపాపోషిత మండలి కథనం వండిందని ఆరోపించారు. ఈలోగా కాంగ్రెస్ నేతలు రమేశ్‌బాబు, విజయ్ మత్తికట్టి, దివాకర్ నారాయణస్వామిలు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు.

బిడ్డలను కడతేర్చిన తల్లి



లక్ష్మి, గౌతమ్ (ఫైల్)

జాలహళ్ళి, ఏప్రిల్ 10: భర్త తీరుతో విసుగు చెందిన ఒక మహిళ తన ఇద్దరు బిడ్డలను ఊపిరాడకుండా చేసి హతమార్చిన ఘటన జాలహళ్ళి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. లక్ష్మి (7), గౌతమ్ (9) మృతి చెందినవారిగా గుర్తించారు. ఘటనకు సంబంధించి తల్లి గంగాదేవిని పోలీసులు అరెస్టు చేశారు. వివరాలిలా. పదేళ్ల క్రితం ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గంగాదేవి, కంట్రాక్టు పౌరకార్మికుడు నరేశ్‌తో వివాహం జరిగింది. రామదేవికాలనీలో ఉంటున్నారు. ఇటీవల కొంతకాలంగా దంపతుల మధ్య మనస్పర్థలు తలెత్తాయి. మార్చిలో కుమార్తెను లైంగికంగా వేధిస్తున్నాడంటూ జాలహళ్ళి పోలీసులకు గంగాదేవి ఫిర్యాదు చేసింది. ఇందుకు సంబంధించి పోక్సో కేసు నమోదు చేసుకుని నరేశ్‌ను అరెస్టు చేశారు. అయితే కుటుంబ నిర్వహణ భారంగా మారడంతో జీవితంపై విరక్తి చెందింది. ఉగాది పండుగ ఆచరించిన అనంతరం మంగళవారం రాత్రి నిద్రించాక పిల్లల ముఖానికి దిండు పెట్టి ఊపిరాడకుండా చేసింది. పశ్చాత్తాపం చెందిన ఆమె అనంతరం పోలీసులకు ఫోన్ చేసి తెలిపింది. ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసుకున్నారు. బెంగళూరు ఉత్తర డీసీపీ సైదలు అడావత్ మీడియాతో మాట్లాడుతూ బాధ భరించలేక తానే పిల్లలను హతమార్చానని ఆమె అంగీకరించిందన్నారు. జాలహళ్ళి పోలీసులు గంగాదేవిని అరెస్టు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఏనుగు దాడిలో మహిళ దుర్మరణం

బెంగళూరు, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): చామరాజనగర జిల్లా హనూరు తాలూకా తాళబెట్ట నుంచి మలె మహదేశ్వర ఆలయానికి అటవీ ప్రాంతంలో నడిచి వెళ్తున్న మహిళపై ఏనుగు దాడి చేయడంతో దుర్మరణం చెందారు. అటవీప్రాంతం గుండా ఆమె ఆలయ దర్శనానికి వెళ్తున్నారు. మండ్య జిల్లా మళవళ్ళి తాలూకా హొళ్ళగాల గ్రామానికి చెందిన లక్ష్మి (36) దుర్మరణం చెందిన మహిళ. మంగళవారం సాయంత్రం అన్న పుటరాజు, సోదరి పద్మలతో కలసి నడిచి వెళ్తుండగా ఓ ఏనుగు అకస్మాత్తుగా దాడికి పాల్పడింది. సంఘటనలో లక్ష్మి అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఈమేరకు మలె మహదేశ్వర పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

సంబరంగా ఉట్ల పరుష



ఉట్ల పరుషలో పాల్గొన్న యువత

బాగేపల్లి, ఏప్రిల్ 10: తాలూకాలోని నల్లపరెడ్డి గ్రామం తోపులో ఉగాది పుర స్కరిం చుకుని బుధవారం పోతేపల్లి, నల్లప రెడ్డిపల్లి, రాయ దుర్గంపల్లి, జిలాజర్లు గ్రామాలకు చెందినవారు చౌడమ్మదేవి జాతరలో ఉట్ల పరుష నిర్వహించారు. తొలుత అమ్మవారికి పంచామృతాభిషేకం, ఆకుపూజ, నిమ్మకాయల హార విశేష అలంకరణ నిర్వహించారు. అనంతరం అమ్మవారిని పురవీధులలో ఊరేగించారు. పల్లకీ వెంట పలు గ్రామాల మహిళలు నెత్తిన దీపాలతో ఊరేగారు. అనంతరం అమ్మవారి ఎదుట దీపాలు వెలిగించి హారతి ఇచ్చి నైవేద్యం సమర్పించారు. చుట్టు పక్కల ప్రాంతాల భక్తులు కూడా పాల్గొన్నారు. కాగా గ్రామాలకు చెందిన యువకులు పిల్లనగోవి ఊదుతూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు వేశారు. అనంతరం తోపులో ఏర్పాటు చేసిన కొయ్య స్తంభాన్ని ఎక్కేందుకు పలువురు యువకులు సాహసం చేశారు. నల్లపరెడ్డి గ్రామానికి చెందిన యువకుడు స్తంభం ఎక్కి ఉట్టి కొట్టడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. జాతరలో కళాబృందాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పోతేపల్లి గ్రామానికి చెందిన చంచప్పగారి కృష్ణప్ప, లఘుమణ్ణ, శివ తదితరులు మజ్జిగ, పెసరబేడలు పంపిణీ చేశారు. పరుష నేపథ్యంలో ఎటుచూసినా కళాకారులు, భక్తుల సందడి నెలకొంది.

దుప్పి మాంసం స్వాధీనం

గోరంట్ల, ఏప్రిల్ 10: మండలంలోని వెంకటరమణపల్లికి చెందిన వడ్డె రామ చంద్రప్ప ఇంట్లో అట వీశాఖాధికారులు మంగళవారం రాత్రి దుప్పి మాంసం స్వాధీ నం చేసుకున్నారు. దీ నిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వడ్డె రామచంద్రప్ప తన పొలంలోనే ఇల్లు నిర్మించుకుని వ్యవసాయం చేస్తు న్నాడు. దుప్పిని వేటాడి మాంసాన్ని బావివద్ద ఉంచాడన్న సమాచారంతో అటవీ శాఖాధికారులు మంగళవారం రాత్రి 11గంటల సమయం లో దాడిచేశారు. అతడు నివాసముంటున్న షెడ్‌ను తనిఖీ చేయగా దాదాపు ఐదు కిలోల దుప్పి మాంసం లభ్యమైంది. మాంసంతోపాటు వడ్డె రామచంద్రప్పను అరెస్టుచేసి, బుక్కపట్నం అటవీ రేంజింగ్ కార్యాలయానికి తరలించారు. తన పొలం వద్ద కుక్కల దాడిలో దుప్పి తీవ్రంగా గాయపడగా, దాని మాంసాన్ని తాను సేకరించినట్లు విచారణలో తెలిసిందని అటవీ అధికారులు తెలిపారు. వన్యప్రాణులను వేటా డే వారి గురించి ప్రజలు సమాచారం ఇవ్వాలని డీఎఫ్ఓ రవీంద్రారెడ్డి కోరారు

చెక్‌పోస్టుల వద్ద గట్టి బందోబస్తు : ఎస్ఐ

అగళి, ఏప్రిల్ 10 : త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మండలంలోని కర్ణాటక సరిహ ద్దు ప్రాంతాల్లో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి నట్లు ఎస్ఐ వీరేష్ తెలిపారు. ఆయన బుధవారం మండల పరిధిలోని ఆలూడి, పీ బ్యాడిగెర బొమ్మర్సనపల్లి చెక్ పోస్టులను వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ... చెక్‌పోస్టుల వద్ద వాహ నాల రాకపోకలపై నిఘా ఉంచాలని చెక్‌పోస్టు ల సి బ్బం ది టకి సూచించినట్లు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో గ్రా మాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు చోటుచేసుకోకుండా గట్టి చర్యలు తీసుకుంటు న్నట్లు తెలిపారు.